క్లుప్తంగా

బంద్ విజయవంతం చేయండి

ఇచ్చోడ: మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించే బంద్‌ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్ కోరారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా బంద్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు.

రోడ్లపై పశువుల సంచారం



ఇచ్చోడలో ప్రధాన రోడ్డుపై పశువులు

ఇచ్చోడ: మండల కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై పశువుల సంచారిస్తూ.. వాహనదారులను ఇబ్బందికి గురిచేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుగుండా వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. గుంపులు గుంపులుగా పశువులు రోడ్లపై సంచారించడమే కాకుండా పడుకోవడంతో వాహదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

విద్యార్థులకు ప్లేట్లు అందజేత

బేల: మండలంలోని మశాల(బి) గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తినేందుకు 50 ప్లేట్లను దాతలు రామెల్లి శ్రీకాంత్, పల్ల గంగాధర్, అచ్చ రమేశ్, బండి సంతోష్, మంచల కిష్టన్న, బుబన్ అరవింద్‌లు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మాధురి, హెచ్ఎం నరేశ్, ఉపాధ్యాయుడు సంతోష్, కాంగ్రెస్ నాయకులు బండి సుదర్శన్, బీజేపీ నాయకులు సలాం దేవ్‌రావు పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం



నగదును అందజేస్తున్న పోతన్న

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి గాజుల పోతన్న గురువారం రూ. 10 వేలు పాఠశాలకు విరాళంగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. ఈ నగదును పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశాడు.

షెడ్డు నిర్మాణానికి ఆర్థిక సాయం

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలోని సవారి బంగ్లా వద్ద షెడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేశాడు. ఈ ఆర్థిక సాయాన్ని గ్రామ మాజీ సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, నాయకులు నిర్వాహకులు పరమేశ్వర్, రవిలకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు భోజరాజు, మునేశ్వర్ సోమన్న, సంతోష్, శంకర్ పాల్గొన్నారు.

గుర్తుగా జాతీయ స్తూపం

బోథ్: బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద గల జాతీయ చిహ్నం స్తూపాన్ని గత స్మృతుల గుర్తుగా ఏర్పాటు చేసినట్లు నీటి పారుదల మాజీ ఓఎస్టీ శ్రీధర్ దేశ్ పాండే తెలిపారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాత భవనం ముందు ఉన్న స్తూపం శిథిలావస్థకు చేరుకోవడంతో, కొత్త భవనం వద్ద మిత్రులతో కలిసి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బోథ్‌కు ఎంతో చరిత్ర ఉందని, ఇలాంటి స్తూపం ఎక్కడా లేదని పేర్కొన్నారు.

కూలిన ప్రహరీ

బోథ్: మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయం ఎదుట ఉన్న ధర్మశాల ప్రహరీ గురువారం కూలిపోయింది. ఇటీవల గోడకు పగుళ్లు తేలాయి. ఎవరూ పట్టించుకోకపోవడంతో గురువారం కురిసిన వర్షానికి ప్రహరీ కూలింది. కూలిన సమయంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

పైపులైన్ లీకేజీ



లీకేజీ అవుతున్న పైపులైన్

ఆదిబాద్‌రూరల్: మండలంలోని యాపల్‌గూడ గ్రామంలోని రామ మందిరం కల్వర్టు సమీపంలో గల వంతెన వద్ద పైపులైన్ లీకేజీ అవుతోంది. గత కొన్ని నెలలుగా లీకేజీ అవుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పైపులైన్ లీకేజీతో నీరు కాలుషితం అవుతుందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మురిసిన మువ్వన్నెల జెండా

జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ జెండా ఎగురవేసి, జాతీయ గీతం ఆలపించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఎంపీ గోడం నగేశ్‌తో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు పలు చోట్ల జెండా ఎగురవేశారు. బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎంపీ జోగు రామన్న, ప్రజాసేవభవన్‌లో కాంగ్రెస్ నాయకుడు కంది శ్రీనివాసరెడ్డి, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని యాపల్‌గూడ పోలీస్ 2వ బెటాలియన్‌లో కమాండెంట్ నితిక పంత్ జాతీయ జెండా ఆవిష్కరించి, జెండా వందనం చేశారు.
– సాక్షి, నెట్‌వర్క్



ఆదిలాబాద్ టౌన్: జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్



నార్నూర్: మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద..



ఆదిలాబాద్ టౌన్: జెండాను ఆవిష్కరిస్తున్న కంది శ్రీనివాస రెడ్డి



బేల: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ వామన్‌రావు



సిరికొండ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



బోథ్: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఆదిలాబాద్‌రూరల్: జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న కమాండెంట్, పోలీసు అధికారులు



ఇంద్రవెల్లి: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్



తాంసి: తహసీల్దార్ కార్యాలయంలో..



తలమడుగు: జెండా ఆవిష్కరిస్తున్న అధికారి



గుడిహత్నూర్: జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కవితారెడ్డి



నేరడిగొండ: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్, అధికారులు



బజార్‌హత్నూర్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శంకర్



ఉట్నూర్ రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



విద్యార్థుల నృత్య ప్రదర్శన



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు



ఆర్టీసీ శకటం



హాజరైన ప్రజాప్రతినిధులు

రైతుల సంబురాలు



రైతులకు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బోథ్: ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రైతుల రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకున్నారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం మండలంలోని సొనాల గ్రామంలో రైతులతో కలిసి సంబురాలు జరుపుకున్నారు. ఈసందరన్భంగా స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో అనిల్, రమేశ్, పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, పోతన్న, పోశెట్టి, సంతోష్ రెడ్డి, రాజేశ్, రవి, అమృత్ రావ్, సుదర్శన్ పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

నేరడిగొండ: విద్యతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని సామాజిక కార్యకర్త అస్మత్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మండలంలోని వడూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రమోహన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలు

నేరడిగొండ: శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిశు మందిరాలు ఇంగ్లీష్ మీడియంలోకి మారడం ఎంతో గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ప్రబంధకారిని కార్యదర్శి గాజుల రాజనర్సయ్య, పాల రాజేశ్వర్, సోలంకి సాయికిరణ్, ఏలేటి చంద్రశేఖర్ రెడ్డి, పొల్కం గోవర్ధన్, సాబ్లే సంతోష్ సింగ్, లింగాల సంతోష్ గౌడ్, సోలంకి చందర్ సింగ్, నారాయణ, ప్రధానాచార్యులు మీన, ఆచార్యులు పాల్గొన్నారు.

నేతకాని మహర్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కైలాస్‌నగర్: నేతకాని మహర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గం శేఖర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆదిలాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మహర్ కులస్తులతో కలిసి శాలువాతో సన్మానించారు. జిల్లాలో నేతకానీ మహర్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జనాభా పరంగా ఉన్నప్పటికీ వెనకబాటుకు గురైన నేతకాని మహర్ కులస్తుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు సైతం విన్నవించినట్లుగా పేర్కొన్నారు.

'కేంద్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలి'

ఎదులాపురం: దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట భగత్‌సింగ్, గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి త్యాగాలను కొనియాడారు. జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, కార్మిక, కర్షకలు, యువత ఇలా అందరి పోరాటాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. నాయకులు అరుణ్‌కుమార్, కుంటాల రాములు, నర్సింగ్‌రావు, కృష్ణస్వామి, గణపతి, రాందాస్, దత్తు, మహబూబ్, అమీనా బేగం, కృష్ణవేణి, షబానా బేగం, సంగీత పాల్గొన్నారు.



జాతీయ గీతం ఆలపిస్తున్న సీపీఐ నాయకులు

ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా పండుగ

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కోర్టులో జిల్లా జడ్జి ప్రభాకర రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, డీఈవో కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో డీఏవో పుల్లయ్య, మార్కెటింగ్ కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్, ఆర్టీవో కార్యాలయంలో రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎస్ఈ జేఆర్ చౌహాన్, పశు సంవర్ధక శాఖ కార్యాలయంలో కిషన్, డీఆర్‌డీఏ కార్యాలయంలో డీఆర్‌డీవో సాయన్న, స్పోర్ట్స్ కార్యాలయంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియెట్ బోర్డు కార్యాలయంలో డీఐఈవో రవీంద్ర కుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి సబితా, సంక్షేమ శాఖల సముదాయంలో రాజలింగు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఎక్సైజ్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ సి.నర్సింహా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా జడ్జి ప్రభాకర రావు

అనారోగ్యంతో ఒకరి మృతి

● మృతదేహం తరలింపులో తప్పని తిప్పలు

ఉట్నూర్‌రూరల్: మండలంలోని చాందూరి పంచాయతీ పరిధిలోని రాజులగూడకు చెందిన చహకటి చిత్రు (71) రెండు రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యాడు. మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. ఆయన అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతదేహాన్ని రాజులగూడకు తీసుకువెళ్తున్న క్రమంలో గ్రామానికి వెళ్లే మార్గమధ్యలో వాగు ఉధృతంగా ప్రవహించి. చేసేది లేక కుటుంబసభ్యులు స్థానికుల సహాయంతో ట్రాక్టర్‌లో గ్రామానికి తరలించారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి వాగులపై వంతెనలు నిర్మించి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని గిరిజనులు వేడుకుంటున్నారు.

మండలాల్లో భారీ వర్షం

● ఉధృతంగా ప్రవహించిన వాగులు
● ఆయా గ్రామాలకు రాకపోకలు బంద్

తాంసి: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మండలంలోని తాంసి, కప్పర్ల, వడ్డాడి, పొన్నారి, బండల్ నాగాపూర్, నాలుగోది గ్రామాల్లో పంటచేలల్లో సైతం వరద నీరు నిలిచింది. పంటచేలలోపనులు సాగకపోవడంతో రైతులు, కూలీలు ఇంటిబాటపట్టారు. మండల కేంద్రంలోని వాగు ఉప్పొంగి ప్రవహించింది.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు అంజీ, ముత్నూర్, ఈశ్వర్‌నగర్, బొడ్డిగూడ, ఏమాయికుంట, సమాక, కేస్లాగూడ, హీరాపూర్, అందునాయక్ తండా గ్రామాల్లో గురువారం భారీ వర్షం కురిసింది. పలు గ్రామాల్లో వాగులు ఉధృతంగా ప్రవహించాయి. బొడ్డిగూడ, సుందర్‌నగర్, భగత్‌సింగ్‌నగర్, చిత్తబట్ట గ్రామాల రోడ్లు చిత్తడిగా మారాయి.

సిరికొండ: మండలంలోని చిక్‌మాన్ వాగు వరద ఉధృతితో పొంగిపొర్లింది. వాగుపై ఉన్న లోలెవల్ వంతెనపై నుంచి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. వివిధ పనుల నిమిత్తం వచ్చిన రాంపూర్, రాంపూర్ గూడ గ్రామస్తులు సిరికొండ వాగు ఒడ్డునే నిలిపోయారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో వాగు దాటవద్దని సిరికొండ పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.



ఉప్పొంగి ప్రవహిస్తున్న తాంసి వాగు



ఇంద్రవెల్లిలో కురుస్తున్న వర్షం



సిరికొండ: పొంగిపొర్లుతున్న చిక్‌మాన్ వాగు

మహాత్మా మన్నించు..

● బురద రోడ్డుపైనే ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు

బోథ్: ప్రతీ గ్రామం అభివృద్ధిలో ముందుకెళ్లాలన్నది గాంధీజీ కల. స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు గడిచిపోయి, గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నా.. పల్లెల్లో రోడ్లు మాత్రం అధ్వానంగా ఉన్నాయి. మండలంలోని సొనాల గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవం రోజున జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయంగా మారడంతో విద్యార్థులు ర్యాలీలో ఇబ్బంది పడ్డారు. ఇంకా తమ గ్రామంలో రోడ్డు కూడా లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు.



బురద రోడ్డుపై విద్యార్థుల ర్యాలీ